18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 3 డిసెంబర్ 2024 పేజీలు : 9

# ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

- నలుగురికి తీవ్ర గాయాలు
- కూరగాయాలు విక్రయించే రైతులపై దూసుకొచ్చిన లారీ
- మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే
- గ్రామాల్లో విషాదచాయలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 2): కూరగాయలు అమ్మే రైతులపైకి అతివేగంగా కారు దూసుకొచ్చి బీభత్సం సృష్టించింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజీ హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగింది. చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి చెందిన నక్కలపల్లి రాములు(48), దామరిగిద్ద కృష్ణ అలియాస్ మిట్టు(19), నాంచేరి గ్రామానికి చెందిన శ్యామల సుజాత(42), కూరగాయాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తి(20), ఆలూర్ గ్రామానికి చెందిన నక్కలపల్లి రేణుక, నాంచేరి గ్రామానికి చెందిన శ్యామల, బాలమణి, లారీ డ్రైవర్, పక్కనే ఉన్న తోట వాచ్‌మెన్ మాలాద్రిలకు తీవ్ర గాయాలయ్యాయి.

మిగతా 2లో







## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, దేశమోళ్ల ఆంజనేయులు ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆర్డీవోకు సూచించారు. రోడ్డు పనులు ప్రారంభం అయ్యే వరకు రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

గ్రామాల్లో విషాదాయాలు

ఆలూర్ స్టేజీ సమీపంలో కూరగాయాలు విక్రయిస్తున్న రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆలూర్, నాంచేరి గ్రామాల్లో విషాదాచాయాలు అలుముకున్నాయి. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామస్థులు స్టేజీపై ధర్నా చేపట్టారు.

# ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ నైజం...

- హామీలను దశలవారీగా నెరవేరుస్తాం
- కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి
- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు అభివృద్ధికి బాటలు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(డిసెంబర్ 02) :ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ నైజమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిం చారు. అంత కుముందు ఓగిపూర్, కరన్ కోట్, చంద్రవంచ, చిట్టి ఘనపూర్, బెల్కటూర్,గౌతాపూర్, చెంగో ల్, చింతామణి పట్నం, పర్వతాపూర్ గోనూర్,విరి షేటి పల్లి, నారాయణపూర్, ఎల్మ కన్య,చెంన్ గేష్ పూర్,గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 3లో

# రూ..52 కోట్ల అంచనాలతో కూడిన బడంగ్‌పేట్ కౌన్సిల్ ఎజెండా

- పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలి
- కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రజాప్రతినిధులు





బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నగరపాలక సంస్థ సాధారణ సమావేశంలో 25 అంశాలతో సుమారు 52 కోట్ల రూపాయలతో కూడిన కౌన్సిల్ ఎజెండాను కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రవేశపెట్టారు. దీనికి సభ్యులందరూ ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండేలా రోడ్లు మౌలిక సదుపాయాల కోసం నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కార్పొరేషన్ పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గతంలో కన్నా ఇప్పుడు పారిశుధ్యం పట్ల మంచి ర్యాంకు వచ్చేలా ప్రజల స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.

★డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ మధ్య మాటల యుద్ధం

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్, 20వ డివిజన్ కార్పొరేటర్ మధ్య సమావేశంలో మాటల యుద్ధం కొనసాగింది. దీనితో ఆవక్కు కావడం కార్పొరేటర్ల వంతు అయ్యింది. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, డి ఈ ఈ లు యాదయ్య, జ్యోతి రెడ్డి, నరసింహారాజు, ఏఈ వినీల్ గౌడ్, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్ 02):విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్ అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ , యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకునే క్రమంలో వస్తున్న సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి సర్టిఫికెట్ లో ఉన్న వివరాలకు ఆధార్ కార్డులో ఉండే విధంగా తప్పులను సరి చేసుకునేందుకు వీలుగా ఆధార్ కిట్లను సమకూర్చుకోవాలన్నారు. విద్యార్థుల గ్యాప్ సర్టిఫికెట్ నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు డీఎస్సీడివో కు విద్యార్థుల జాబితాలను సమర్పించాలని తెలిపారు. నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇ-పాస్ పోర్టల్ స్కాలర్ షిప్ నిమిత్తం రిజిస్టర్ చేసుకున్నట్లయితే స్కాలర్ షిప్ త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో రెంటికి చెడ్డ నావలా కాంగ్రెస్ కార్పొరేటర్లు

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కార్పొరేటర్లకు మాత్రం ప్రాధాన్యత లేమి
- ఎమ్మెల్యే పార్టీ మారడంతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన శ్రేణులదే హవా
- మొత్తంగా తీవ్రంగా నష్టపోతున్న నికార్సైన కాంగ్రెస్ కార్పొరేటర్లు




గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల పరిస్థితి రెంటికి చెడ్డ నవలా మారింది. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారి వార్డులలో చేసే అభివృద్ధి పనులకు అప్పటి బీఆర్ఎస్ నాయకులు అడ్డు తగిలేవారు. నానా యాతన పడి వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. కానీ ఇప్పుడు వారి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. సొంత పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గతంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో మళ్లీ అభివృద్ధి పనులు చేయడానికి సొంత పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు అడ్డు తగలుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అధికారం లేదని బాధపడే వారిని కానీ ఇప్పుడు తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యేకు సంబంధించిన కార్పొరేటర్లు అనుచరులు వారి రెకమండేషన్ లెటర్లను తెచ్చుకొని కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేసుకున్నారని తెలుపుతున్నారు. మరల అదే తంతు ఇప్పటికీ కొనసాగుతుందని అసహనం వ్యక్తం చేశారు. కార్పోరేషన్‌లో తమ పార్టీ పెద్దలు తమకు మద్దతు ఇవ్వకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తమకు ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీలోనే ఉంటూ వారి గెలుపుకు సహకరించిన తమలాంటి కాంగ్రెస్ నాయకులకు బీజేఎంసీలో ఘోర అవమానం జరుగుతుందని నివ్వెరపోతున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల కన్నా ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు జోక్యం చేసుకొని తమలాంటి నాయకులకు మద్దతు తెలపాలని కోరారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడే అవకాశం ఉందని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంపింగ్ అయ్యే నాయకులను నమ్ముకుంటే పార్టీ ప్రశార్థకంగా మారే అవకాశం ఉందని తెలుపుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి



**మొదటిపేజీ తరువాయి...**

నక్కల పల్లి రాములు, దామరిగిద్ద కృష్ణ అలియాస్ మిట్టు, నాంచేరి గ్రామానికి చెందిన శ్యామల సుజాతలు ఆలూర్ గేట్ సమీపంలో రోడ్డుపక్కన కూరగాయాలు విక్రయిస్తు జీవనం సాగిస్తున్నారు. వీరితో పాటు ప్రతిరోజు మరో 30మంది కూరగాయాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. చేవెళ్ల నుంచి వికారాబాద్ వెళ్తున్న లారీ ఆలూర్ స్టేజీ వద్ద కూరగాయాలు విక్రయిస్తున్న వ్యాపారులపైకి వేగంగా దూసుకురావడంతో ఆలూర్ గ్రామానికి చెందిన నక్కలపల్లి రాములు, దామరిగిద్ద కృష్ణ అలియాస్ మిట్టు, నాంచేరి గ్రామానికి చెందిన శ్యామల సుజాతలు అక్కడికక్కడే మృతి చెందారు. లారీ డ్రైవర్ రెండు కాలు విరిగి లారీలో ఇరుక్కుపోయాడు. అతివేగంగా వచ్చిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగడంతో మరో 25మంది కూరగాయాలు విక్రయిస్తున్న వారి ప్రాణాలకు ఎలాంటి ఆపాయం జరగలేదు. లారీ చక్రాల కింద చనిపోయి ఉండొచ్చని అనుమానం రావడంతో సీఐ భూపాల్ శ్రీధర్ హుటాహుటిన జేసీబీలను తెప్పించి లారీని పక్కకు జరపడంతో లారీ చక్రాల కింద స్కూటీ మాత్రమే ఇరుక్కపోయింది. జేసీబీల సహాయంతో లారీని పక్కకు తీశారు. కూరగాయలు విక్రయిస్తున్న మరో ఇద్దరికి, కూరగాయాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తి, తోట వాచ్‌మెన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కూరగాయాలు కొనుగోలు



చేసేందుకు వచ్చిన వ్యక్తిని, డ్రైవర్‌ను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నక్కలపల్లి రేణుక, శ్యామల బాలమణి, వాచ్‌మెన్ మాలాద్రీలను నగరంలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కూరగాయాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తి మృతి చెందాడు.

# పార్క్ స్థలలను కాపాడాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌కీ వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 02):పార్కు స్థలాలను కాపాడవలసిందిగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ కీ రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ ఎం సి ఆర్ కాలనీలోని సర్వేనెంబర్ 139 లో సుమారు 2000 గజాలకు పైగా పార్కు స్థలాలను కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలని అన్నారు. కాలనీకి ప్రవేశించే ప్రధాన రహదారి కూడలి వద్ద ప్లాట్ నెంబర్ 73, 74 తూర్పు దిశలో షాడో కార్పొరేటర్ కబ్జా చేసి నాలుగు సెట్టర్లను వ్యాపార సముదాయం కొరకు నిర్మించారని ఆరోపించారు. ఇట్టి స్థలాన్ని కూడా కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలని భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్న ప్రజా ప్రతినిధుల నేతల అనుచరుల ఆగడాలు కార్పొరేషన్ లో ఆగడం లేదని విచ్చలవిడిగా పార్కు స్థలాలను రోడ్లను సైతం వదలడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే షాడో కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా నాయకులు సతీష్ నంద, ప్రవీణ్ కుమార్ గౌడ్, పవన్ కుమార్, మల్లెల మహేందర్, తదితరులు ఉన్నారు

# గంధంగూడలో ప్రజాపాలన కార్యక్రమం




గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం వీకర్ సెక్షన్ క్వాటర్స్‌లో ప్రజా పాలన కార్యక్రమాన్ని కార్పోరేషన్ సానిటేషన్ అధికారి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అందులో భాగంగా వీకర్ సెక్షన్ కాలనీలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రభుత్వం చేపట్టే ప్రజాపాలన వేడుకలలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అప్పం వెంకటేష్, అబ్దుల్లా, లక్ష్మయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి వ్యాపారుల ఆగడాలు

- రాళ్ళతో తూకం వేస్తూ పత్తి రైతులను మోసగిస్తున్న వ్యాపారులు
- దళారులను చూసిచూడనట్లుగా వ్యవరిస్తున్న సంబంధితశాఖల అధికారులు



మాడ్గుల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02) ఆరుగాలం రైతన్నలు కష్టపడి పండించిన పత్తి పంట తీరా చేతికి వచ్చే సమయంలో మధ్య దళారులు తూకాల్లో మోసాలకు పాల్పడుతూ పత్తిరైతును నిలువుదోపిడి చేస్తున్నారు. గత కొద్దిరోజుల కిందటే పత్తి కొనుగోళ్ళకు సంబంధించి ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోళ్ళు చేస్తున్నప్పటికి వాహనాల కొరత, దూరభారంతో చాలమంది రైతులు దళారీలకు తమ పత్తిని విక్రయిస్తున్నారు. దీంతో దళారీలు పత్తిని ఐఎస్ఐ మార్క్ కలిగిన తూనికలతో కాకుండ రాళ్ళతో తూకం వేస్తూ అడ్డగోలుగా రైతులను దోచుకుంటున్నారు.మాడ్గుల మండలం ఇర్విన్ లో ఓ పత్తి వ్యాపారీ గత కొన్ని రోజులనుండి ఈ తతంగాన్ని బాహాటంగానే జరుపుతున్నా ..తూనికలు, కొలతల శాఖ అధికారులు గాని, మండల వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తొన్నది. ఇప్పటికైనా తూనికలు, కొలతల శాఖ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయశాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి దళారీల నుండి పత్తిరైతులను కాపాడాలని మండల ప్రజలు

# హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 2)ః కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ఆరోపించారు. చేవెళ్లలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో బస్సు హామీ నెరవేర్చి బస్సులను బంద్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని పండుగలు జరుపుకుంటున్నారని, ప్రజా ఖాజానతో విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటాన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబం దోచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అందరు కలిసి దోచుకుంటున్నారని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం అన్నిట్లో విఫలమైందని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో విజయోత్సవాలు చేసుకుంటున్న ప్రభుత్వం ప్రజలకు క్షమపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, యువనాయకులు వైభవ్‌రెడ్డి, నాయకులు శర్వలింగం, కృష్ణమోహన్, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# నిషేధిత జాబితా నుండి మా భూములు తొలగించండి

## జిల్లా కలెక్టర్‌కు హాజీపల్లి రైతుల వినతి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెం బరు 02) ః తమ భూములను ధరణి పోర్టల్‌లో నిషేధిత అసైన్డ్ భూముల జాబితా నుండి తొలగించాలని కోరుతూ ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజీపల్లి గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. సోమ వారం ఇందుకు సంబంధించి ధరణి పోర్టల్‌లో పొరపాటున తమ పట్టా భూములు నిషేధిత భూములుగా నమోదై ఉన్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. హాజీపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు సింగారం సుదర్శన్ ఆధ్వర్యంలో రైతులు తమ సమస్యల పట్ల కలెక్టర్‌తో మొరపెట్టుకున్నారు. చట్టబద్ధమైన పట్టా భూములైన తమ వ్యవసాయ పొలాలు నిషేధిత జాబితాలో తప్పుగా పడ్డాయని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫార్సు లేఖతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. నిషేధిత జాబితాలో తమ భూములు ఉండడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, గతంలో పట్టా పుస్తకాలు జారీ అయ్యాయని, క్లరికల్ పొరపాటు కారణంగా ధరణిలో ఇలా నమోదు చేయడం తగదన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ స్పందిస్తూ ధరణి సవరణల కోసం స్థానిక ఆర్డీవోను ఆదేశించామని, మరో మూడు రోజుల్లో ఇందుకు సంబంధించిన నివేదిక తమకు అందుతుందని తెలిపారు.

# పురపాలక సంఘం కమిషనర్ స్వామి నాయక్ ఆదేశాలు బేఖాతర్

- అక్రమ కట్టడాన్ని ఆపాలంటూ కమిషనర్ స్వామి నాయక్ ఆదేశాలు
- అక్కడ నిర్మాణాన్ని కొద్దిరోజుల ఆపి మళ్లీ నిర్మిస్తున్న వైనం
- అక్రమ నిర్మాణ పనులను నిలుపుదల చేయించిన పురపాలక సంఘం సిబ్బంది



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః అధికారులు అంటే భయం లేదా ? లేకపోతే మమ్మల్ని ఎవరేం చేస్తారని అనుకుంటున్నారేమో తెలియదు కానీ... అక్రమ నిర్మాణాన్ని ఆపాలంటూ గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ స్వామి నాయక్ ఆదేశించిన డోంట్ కేర్ అంటూ ఆయన ఆదేశాలను సైతం బేఖతార్ చేస్తూ అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణం గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. 506, 507 సర్వే నెంబర్ లో భారీ ఎత్తున అక్రమంగా భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతి లేకపోవడంతో ఇటీవల కమిషనర్ నిర్మాణ పనులను నిలుపుదల చేయించారు. కొద్ది రోజుల పాటు అక్రమ నిర్మాణ పనులను నిలిపివేసిన అక్రమ నిర్మాణదారులు మళ్లీ నిర్మాణ పనులను చేపట్టారు. విషయం తెలవడంతో పురపాలక శాఖ సిబ్బంది అక్రమ కట్టడం వద్దకు వెళ్లి పనులను నిలుపుదల చేయించారు. అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే పురపాలక సంఘం తరపున కూల్చివేస్తామంటూ హెచ్చరించినప్పటికీ మళ్లీ అక్రమ నిర్మాణ పనులు యధావిధిగా సాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ భవన నిర్మాణాన్ని నిర్మించడమే కాకుండా అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



కమిషనర్ స్వామి నాయక్గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని 506, 507 సర్వే నెంబర్ లో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణంపై కఠిన చర్యలు తీసుకుంటామని గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ స్వామి నాయక్ తెలిపారు. అక్రమ కట్టడాని ఆపాలని ఆదేశించినప్పటికీ భవన నిర్మాణం చేపట్టడం పై విచారణ జరిపి చటపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వర్గీకరణ సాధించి తీరుతాం..

★ ఎన్ని శక్తులు అడ్డొచ్చినా, ఎన్ని కుతంత్రాలు చేసిన తప్పకుండా ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

★ ఎమ్మార్పీఎస్ నేత కుండ భానుచందర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః నిజమైన అంబేద్కర్ వాసులు మాదిగల, మాలల ఐక్యతను పెంచడానికి దోహదపడాలని గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుండ భానుచందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కొంత మంది స్వార్థపరులు వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తున్నారని కుండ భానుచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన అంబేద్కర్ వాసులు అయితే మనలో ఉన్న వ్యత్యాసమైన ఎస్సీ వర్గీకరణ ఫలాలను జనాభా తమాషా ప్రకారంగా పంచుకోవడానికి మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుకు మాల మేధావులు ఎవరైనా చర్చకు రండి అని ఆయన సవాల్ విసిరారు. నిజమైన అంబేద్కర్ వాదులు బౌదులు అయితే సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపి రాజ్యాధికార ప్రయాణంలో కలిసి ప్రయాణించాలని కుండ భానుచందర్ అన్నారు. మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుంచి న్యాయమైన పోరాటం చేస్తూ సుప్రీంకోర్టు ద్వారా తీర్పు తీసుకురావడంతో కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన అన్నారు. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం, పదవుల కోసం మందకృష్ణ మాదిగను విమర్శిస్తున్నారు. అలాంటి వారికి వారి జాతి మీద ప్రేమ ఏమాత్రం లేదని కుండ భానుచందర్ ఎద్దేవా చేశారు. ఎన్ని శక్తులు అడ్డొచ్చినా, ఎన్ని కుతంత్రాలు చేసిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తప్పకుండా ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామన్నారు.

# ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ నైజం...



**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందన్నారు. తాండూరులో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసిందన్నారు. తాండూర్ మండలంలో రూ.2.75 కోట్ల ఉపాధి నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రెండు లక్షల రైతు రుణమాఫీ ఒక చరిత్రగా నిలిచిందన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశా లను ఏడాది కల్లా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. వీటితో పాటు తాండూరులో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ను ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్య కోర్సుల్లో మెళకువలు నేర్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం కాగితాల్లోనే పనులు ఉండేవని, కాంగ్రెస్ ప్రభుత్వం లో నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిపి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి పద్మమ్మ, హరీశ్వర్ రెడ్డి, రాందాస్, ఉత్తమ్ చంద్, శరన్ బసప్ప రాజ్ కుమార్,ప్రవీణ్ గౌడ్,శివకుమార్, టి.బసప్ప, టి సుధాకర్ టి అనిల్ కుమార్,
జగదీష్,పురుషోత్తం రెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సిరెడ్డి, పద్మమ్మ రామప్ప, ప్రవీణ్ గౌడ్, జర్మప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్, కే.కే గోపాల్, సాయిలు, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంఈఓ వెంకటయ్య ఎమ్మార్వో తారా సింగ్, నందిని, ఈ దశాకల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

## కళాశాల యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02):ఘట్ కేసర్ రూరల్ పరిధిలోని అన్నోజిగూడ నారాయణ జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న బానోత్ తనుష్ నాయక్ (15), బాత్రూమ్లో ఉరేసుకొని మృతి చెందినట్లు తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు.తనుష్ మరణానికి కళాశాల యాజమాన్యం వేధింపులే కారణమని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఘటన తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల వద్ద పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాయి.కళాశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. తనుష్ మరణం విద్యార్థి జీవితాలపై కళాశాల యాజమాన్యాల నిర్లక్ష్యాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చింది.

# దళితులను అన్ని విధాల ఆదుకోవాలి

★ ఎమ్మెల్యేను ఓగీపూర్ కోరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామప్ప



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః తాండూరు మండల పరిధిలోని ఓగిపూర్ గ్రామంలో పనుల జాతర ఉత్సవాల్లో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామాలలో విజయోత్సవ ర్యాలీలో నిర్వహిస్తూ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓగిపుర్ గ్రామంలో దళితులకు ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలను అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



వికారాబాద్ మేజర్న్యూస్ (డిసెంబర్ 02)ః జిల్లాలో ఆశా కార్యకర్తలకు మూడు సంవత్సరాలుగా రావాల్సిన లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, బి .ఆర్ .టి .యు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు భూమొల్ల కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు మంజుల, ప్రధాన కార్యదర్శి కవిత తో కలిసి డిఎం అండ్ ఎచ్ఓ వెంకట రమణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఆశాలపై వేధింపులు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో లెప్రసీ సర్వేని చేయాలని ఆశలకు రావాల్సిన ప్రతి పైసాన్ని అందజేస్తామని హామి ఇచ్చారు. డబ్బులు ఇస్తే సర్వేను వెంటనే ప్రారంభిస్తామని లేనిచో సర్వేని నిలిపివేస్తామని ఈ సందర్భంగా అధికారులకు కరాకండిగా యూనియన్ నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం (బి.ఆర్.టి.యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు మంజుల ప్రధాన కార్యదర్శి కవిత మరియు ఆశ యూనియన్ నాయకులు, అనిత, సునిత,జమున, అనసూయ, అమృత, శ్రవాని, కిస్తమ్మ, ఇందిరా, అనుష, చంద్రకళ, విజయలక్ష్మి, జ్యోతి, మంగ, శశికళ, రాధిక కృష్ణవేణి, పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా జైపాల్ రెడ్డి నివాళులు



షామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 02): మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రిగా, గవర్నర్గా ప్రజలకు విశేష సేవలందించిన స్వర్గీయ డాక్టర్. మర్రి చెన్నారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఇందిరా పార్క్లోని మెమోరియల్ రాక్ గార్డెన్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి పాల్గొని, మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద పుష్పాంజలిని సమర్పించారు. ఆయనతో పాటు మర్రి చెన్నారెడ్డి కుమారుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ (బన్నీ), భరత్ తదితరులు పాల్గొన్నారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మర్రి చెన్నారెడ్డి ప్రజల కోసం విశేష సేవలందించారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్గా, అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పాత్ర చారిత్రాత్మకం. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపారమైంది అని అన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంచండి

## ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు02) : వికలాంగులకు అందించే పెన్షన్‌ను ఆరువేల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని వికలాంగుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులపై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఆరువేల పెన్షన్ ఇస్తానని చెప్పి కాలయాపన చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2011 నుండి నేటి వరకు మూడు వందల రూపాయల పెన్షన్‌నే అందిస్తుందని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ఆ పెన్షన్‌ను మూడు వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. దేశ వ్యాప్తంగా 15 శాతం మంది ఉన్న వికలాంగులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని అన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు బ్యాక్ లాక్ పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని, ఆర్థిక రుణాలు, ఉప పరికరాలు అందజేయడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసుందుకు ప్రత్యేక నోటిఫికేషన్, ప్రైవేటు సంస్థల్లో ఐదు శాతం ఉద్యోగాలు, వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ, 2016 ఆర్పీడీ చట్ట సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వికలాంగుల రిలే నిరాహార దీక్షకు సీఐటీయు జిల్లా అధ్యక్షుడు రాజు, నాయకుడు శ్రీను, టీడీపీ నేతలు మఠం శశిధర్, జైస్వరాజ్ పార్టీ నాయకులు ఆంజనేయులు మద్దతు పలికారు. అనంతరం స్థానిక ఆర్డీవో ఎన్.ఆర్.సరితకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, కృష్ణయ్య, రమేష్, సుగుణయ్య, బేబి, కాజు, షాహీన్, గౌసియా బేగం, సంతోష, సుమతి, కుసుమ, మనీల, మల్లేష్, శ్రీనాథ్, మసూద్, అంజయ్య, కిష్టయ్య, అబ్దుల్ గఫార్, యాదయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమాదే గారిని విమర్శిస్తే ఊరుకోం..

- అంబెద్కర్ రథాన్ని ఆపేవారు మనువాదులే
- ఎమ్మార్పిస్ అధ్యక్షులు ఆనంద్ మాదిగ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 02) : అంబెద్కర్ రథాన్ని ఆపేవారు మనువాదులే అని ఎమ్మార్పిస్ అధ్యక్షులు ఆనంద్ మాదిగ అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ, ఆనంద్‌మాట్లాడుతూ... అంబెద్కర్ సామజిక న్యాయ పోరాట వారసులు మాదిగలు అన్నారు. కృష్ణమాదే గారిని విమర్శిస్తే ఊరుకునేదే లేదని, డాక్టర్ బాబా సాహేబ్ ఆశయాన్ని వ్యతిరేకించే మనువాదులు కాకా మరొకరు ఎలా అవుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వాలనే ఉద్దేశం లేదని, మీరు అంబెద్కర్ ఆశయాలను కొనసాగించెందకు అర్హులు కారు అని అన్నారు. 1975 సంవత్సరంలోనే వర్గీకరణ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీయే దీని యొక్క ప్రక్రియ ప్రారంభమైంది అని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రాంచెంద్రయ్య, శేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్, యాదయ్య, సిద్దు, చెంద్రయ్యలు పాల్గోన్నారు.

# షాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు వ్యాసరచన పోటీలు

## -షాబాద్ ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్






షాబాద్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ ) :షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశా లలో ఆదివారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలల్లో భాగంగా 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి శ్రీవర్ష, కేజీబీవీ పాఠశాల, రెండవ బహుమతి ప్రియ, హైతాబాద్ ఉన్నత పాఠశాల, మూడో బహుమతి మణికంఠ, తాళ్లపల్లి ఉన్నత పాఠశాల. కాన్సోలేషన్ రిషిక సర్దార్ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, విద్యార్థుల్లో దాగిఉన్న సుజనాత్మకతను వెలికితీసి వారి, ఆసక్తిని బట్టి వారు ఎంచుకున్న రంగంలో రాణించేలా ఉపాధ్యాయులు వారిని తయారు చేయాలన్నారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ముందుకు సాగలన్నారు. జీవితంలో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేందుకు దోహదపడేది చదువు అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, జిజ్ఞాస, సన్మార్గంలో పయనించే విద్యను ప్రతి ఒక్కరూ నేర్పుకున్నప్పుడే సమాజావృద్ధి జరుగుతుందన్నారు. విద్యను కష్టంగా భావించకూడదని, ఇష్టంగా చదివితే సృష్టిస్తారని సూచించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవాలన్నారు. సానుకూల దృక్పథాన్ని కలిగి ఉంటే ఆలోచనలు సానుకూలంగా ఉంటాయన్నారు. ప్రణాళికతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం అందచేసిన రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ నాయకులు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ పార్టీ నాయకులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం అందచేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేందుకు అనేక రకాల గ్యారంటీ లను ఇచ్చి వాటిని నెరవేర్చడం లో కాంగ్రెస్ పార్టీ పూర్తి గా విఫలమైందని అని ఆరు గ్యారంటీలను 66 హామీలను ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి హామీలను నెరవేర్చలేదు అని ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి రావడానికి ఎన్నికల్లో ఇచ్చిన గృహ జ్యోతి మహాలక్ష్మి పథకం సొంత ఇంటి పథకం యువతకు ఉపాధి హామీ వృద్దులకు చేయూత అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షం లో బీజేపీ పార్టీ ప్రజలకు అండగా ఉండి ప్రభుత్వం పై పోరాడుతాం అని అన్నారు ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి, బొక్క నరసింహ రెడ్డి, అంజన్ కుమార్, బొక్క వేణుగోపాల్, అసెంబ్లీ ఇన్చార్జి, మల్లేష్ యాదవ్, మల్ల రెడ్డి, కొమ్రయ్య, మొండ్ర సంగీత, లక్మి నారాయణ, బొక్క బల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ అత్తాపూర్ విజయ్, ఆడికే జనార్ధన్, మహేష్ యాదవ్, భిక్షపతి యాదవ్, భీం అర్జున్ రెడ్డి, జోగి రవి, సత్యనారాయణ, వెంకటేష్, ప్రశాంత్ నాయక్, భువనేశ్వర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీడీఓ కార్యాలయంలో అధికారుల సమీక్షా సమావేశం



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 2): గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీఓ వివిధ శాఖల అధికారులతో సోమవారం సమావేశామయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరతో పాటువిద్యార్థుల మధ్యాహ్న భోజన వసతి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య తెలుసుకొని పరిష్కరించాలని, మహిళ సమేఖ్యలో జరిగిన అవకతవకలపై ఏపీఎంను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో మహిళలకు అపోహలు తోలగించాలని, ప్రతి గ్రామ రికార్డు లు మరో మారు పరిశీలించాలని తెలిపారు. ఉపాధి హామీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామని, వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, వ్యవసాయ అధికారి రఘునాథ్ రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 02): అకాల మరణం పొందిన స్నేహితుని కుటుంబానికి తనతో పాటు చదువుకున్న మిత్రులు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. కందుకూరు మండలం ఆకులమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో(2004-05) పదవ తరగతి చదువుకున్న లాడే కుమర్ గత సంవత్సరం డిసెంబర్ 28న అకాలమరణం చెందారు. అతనికి భార్య, ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. మిత్రులు కుమార్ కుటుంబానికి మేము అండగా ఉన్నామని చెప్పి మిత్రులంద రు పిల్లలకు పైచదువుల నిమిత్తం 50 వేల రూపాయలు బాధితుని కుటుంబానికి అందించారు. దీనితో పాటు చిన్నారుల చదువులకు ఎటువంటి సహయం చేయడానికి సిద్ధమని భరోసా ఇచ్చారు. ఎవరికి వారే యమునా తీరే అనే ఈ రోజుల్లో తమ మానవత ధృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆశా వర్కర్ల నిరసన

★ లెప్రసీ సర్వే బకాయిలు చెల్లించాలని డిమాండ్ ★ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో డిసెంబర్ 2 నుండి 15 వరకు లెప్రసీ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, గతంలో పెండింగ్‌లో ఉన్న లెప్రసీ పారితోషకాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘు నాథ స్వామి కి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందించే ముందు ఆశా వర్కర్లు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆశా యూనియన్ అధ్యక్షురాలు ఎ. హేమలత, కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా ఆశా వర్కర్లకు లెప్రసీ పారితోషకాలు, హెచ్‌బి, ఎన్సీహెచ్‌బివైసీ, ఎల్డర్లికేర్ ట్రైనింగ్‌కు సంబంధించిన పారితోషకాలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే చెల్లించకపోతే సర్వే నిర్వహించడం కష్టమవుతుందని పేర్కొన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన మెటీరియల్ అందించేవరకు మరియు పెండింగ్ బిల్లులు పరిష్కారమైనంతవరకు లెప్రసీ సర్వే చేయడం సాధ్యం కాదని ఆశా వర్కర్లు స్పష్టంగా తెలిపారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని, ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు లెప్రసీ సర్వే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కీసర పిహెచ్సి నుంచి రాధా, యాదమ్మ, శంకరమ్మ, భాగ్యమ్మ, సరిత, మల్కాజ్గిరి పిహెచ్సి నుంచి శోభ, శశికళ, రాజ్యలక్ష్మి, కుషాయిగూడ పిహెచ్సి నుంచి ప్రవీణ, లలిత, కవిత, జ్యోతి, బాలానగర్ ఆశా యూనియన్ నుంచి అనిత పాల్గొన్నారు.

# జెడ్పి హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




తాండూర్ రూరల్ (మేజర్ న్యూస్): డిసెంబర్ 2 విద్యార్థులకు పెట్టే అన్నంలో పురుగులు వస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ఏజెన్సీ రద్దు చేస్తామని ఎమ్మెల్యే ఉదయాన్నే మనోహర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజా పాలన విజయవోత్సవాలలో భాగంగా జెడ్పి హైస్కూల్ కరణ్ కోట్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన ఆహారం అందించకపోవడం అన్నంలో పురుగులు రావడం ఈ విషయాలు పలుమార్లు ఫిర్యాదు వచ్చిందని పేర్కొన్నారు. మరోసారి ఇలా జరిగితే ఏజెన్సీని రద్దు చేసి కొత్తవారికి ఇస్తామని హెచ్చరించారు. అనంతరం పదో క్లాసు విద్యార్థులతో మాట్లాడుతూ... పుస్తకాలు దుస్తులు అందినాయ లేదా అని అర తీశారు. ప్రజాపాలన ప్రభుత్వం ఫ్యాన్ లను సక్రమంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# మెడికల్ కాలేజ్‌లో ఆరోగ్య దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్..

★వర్చువల్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను మంత్రులతో కలిసి ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 02):తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో బంగంగా ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్ ప్రారంభోత్సవం చేశారు. ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమహారతి,డీఎంహెచ్ఓ వెంకట రవణ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ పద్ధతిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా అనంతగిరి మెడికల్ కళాశాల నందు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కోడంగల్ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన హనుమాన్ మందిర్...

అయ్యప్ప స్వామికి 18 వ పడి పూజ నిర్వహించిన టివి 5 రిపోర్టర్ నాగరాజు





వికారాబాద్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 02):వికారాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నాగరాజు గురుస్వామి 18వ సారి మాలధారణలో భాగంగా 18 మెట్ల పూజ నిర్వహించారు. 18 సార్లు మాలదారణ పూర్తయిన గురుస్వాములు నాగరాజు స్వామికి నారికేళం మంత్రదండం తో 18 సార్లు మాలధారలు చేసిన నాగరాజు స్వామికి సన్మానం నిర్వహించి అయ్యప్ప స్వామికి అభిషేకం 18 మెట్లపై జ్యోతులు వెలిగించి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ ,కౌన్సిలర్ కృష్ణారెడ్డి,జర్నలిస్టులు ఆర్.ఎం.గిరీశ్వర స్వామి,వెంకటేష్.శ్రీనివాస్ ముదిరాజ్,గోపాల్ గురుస్వామి,జగదీష్ గురుస్వామి,మల్లేష్ గురు స్వామి, రవి శర్మ, గోపి స్వామి, మల్లికార్జున్ గౌడ్,సత్యనారాయణ గౌడ్, ప్రదీప్,భూపాల్ రెడ్డి,అశోక్,శ్రీనాథం, నాగరాజు గౌడ్,కరుణాకర్ రెడ్డి, బిల్లపాటి రాఘవేందర్ రెడ్డి,సాయి,సుభాష్ నగర్ విగ్నేష్ శెట్టి,మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి,జైపాల్ రెడ్డి,భూపతిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల వినతుల పరిష్కారమే అధికారుల భాద్యత

★ జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ★ ప్రజావాణిలో 72 ఫిర్యాదుల స్వీకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్,02):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 72 ఫిర్యాదులను స్వీకరించారు. లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల వినతులకు సంబంధిత శాఖల అధికారులు తక్షణం స్పందించి సమస్యలను సత్వరంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అందుకు సంబంధించిన చర్యలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారంలో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వండి

★ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత
★ వీఆర్ఏ- జేఏసీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్



వికారాబాద్ , మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): జీవో నెం. 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ ఏ-జేఏసీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వయసు పై బడిన వీఆర్ఏల వారసులు తమకు ఉద్యోగాలు కావాలంటూ నిరసన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. 80 రోజులు వీఆర్ఏలు ధర్నా చేయగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి జీవో నెం.81,85ను విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం విఆర్ఎ లు గా విధులు నిర్వహిస్తున్న వారిని ఇతర శాఖలకు బదిలీ చేసిందని, కానీ వయసు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించలేదన్నారు. దీనితో పాటుగా పని చేయిస్తూ 16 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్ఏ ల వారసులకు ఉద్యోగాల ఉత్తర్వులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వీఆర్ఏ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్, నాయకులు జనార్ధన్, శ్రీనివాస్, సంగమేశ్వర్, కృష్ణ, కిషన్, హనుమంతు తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 2): కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి, పెద్దనందిగామ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. సోమవారం కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలించకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. సన్నరకం వరికి రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రాలకు వచ్చిందని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ భూములు కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి



మాడ్గుల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయ భూములకు ఇబ్రహీంపట్నం ఆర్డీఓ జారీచేసిన ఓఆర్ సి ని రద్దు చేసేలా చర్యలు చేపట్టి దేవుని మాన్యాలను అన్యాక్రాంతం కాకుండ రక్షించాలని కోరుతూ సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు ఆర్కపల్లి తాజామాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్ ప్రజాపతి, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్ రెడ్డి, ఆర్కపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్ , గ్రామస్తులతో కలిసి హైద్రాబాద్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి ని కలిసి ఆర్కపల్లి హనుమాన్ దేవాలయ భూములకు ఇబ్రహీంపట్నం పూర్వపు ఆర్డీఓ వెంకటాచారి అక్రమ ఓ ఆర్ సి జారీ చేయడం జరిగిందని, దీంతో దేవాలయ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్ళె ప్రమాదమున్నట్లు వివరించడం జరిగిందని ఏర్పుల తెలిపారు. తమ వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వెంటనే ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డికి ఫోన్ చేసి అక్రమ ఓ ఆర్ సి ని రద్దు చేయాలని ఆదేశించారని మాజీ సర్పంచ్ వివరించారు. ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో ఆర్కపల్లి తాజా మాజీ వార్డుసభ్యులు తోలు జంగయ్య, గ్రామస్థులు ఉన్నట్లు తెలిపారు.

# మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది

**బంగారు తల్లి ఫౌండేషన్ నిర్వహకులు ఉష కస్తూరి**



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 02): భావి భారత పౌరులుగా ఎదగాలంటే మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని బంగారు తల్లి ఫౌండేషన్ నిర్వహకులు ఉష కస్తూరి అన్నారు. సోమవారం కందుకూరు మండలం నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ప్రేరణ' భాగంగా విద్యార్థులు భవిష్యత్‌లో ఎలా ఎదగాలో ఫౌండేషన్ శిక్షకురాలు నీరజ ఆధ్వర్యంలో అవగాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నప్పటి నుండే క్రమశిక్షణ, నడవడిక, ఆలోచన శక్తి, చదువుకోవాలనే ఆసక్తి, నేర్చు కోవాలనే తపన ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని తెలిపారు. నిర్వహకులు సంధించిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా వివరించారు. విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుశ్రీనివాస శర్మ, వెంకటేశం, గ్లోరి, శాంత కుమారి, కౌసల్య, కృష్ణ,శ్రీవాణి, సురేష్, డాక్టర్. ఎండి బషీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి

★ ఏమైనా అసౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ★ విద్యార్థుల సమాధానం అన్ని వసతులు చాలా బాగున్నాయి





బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 02 ): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్లగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి పరిశీలించారు. భారత రాష్ట్ర సమితి అధిష్టానం మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జిల్లెల్లగూడ లో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు పైలెట్ ప్రాజెక్టు కింద అందజేసిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్లను సందర్శించి అలాగే అక్కడ ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను పరిశీలించి నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కామేష్ రెడ్డి మాట్లాడుతూ... ఏమైనా అసౌకర్యాలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. దానికి బదులుగా విద్యార్థులు ఇక్కడ అన్ని వసతులు చాలా బాగున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు డిజిటల్ పాఠాలు బోధిస్తున్నారు. అని తన బెంచీలు కూడా కూర్చోవడానికి సౌకర్యంగా ఉన్నాయని, భోజన ఏర్పాట్లు కూడా చాలా మంచిగా రుచిగా చేస్తున్నారని తెలిపారు. ఇవే కాకుండా విద్యార్థులకు ఏమైనా అసౌకర్యాలు ఉన్నా లేదంటే ఇంకా అదన సౌకర్యాలు కావలసిన నేరుగా వారికి స్థానిక శాసనసభ్యులకు నేరుగా ఫోన్ చేసి సంప్రదించాలని కామేష్ రెడ్డి కోరారు. విద్యార్థులకు శాసన సభ్యురాలు వ్యక్తిగత నెంబర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్రెడ్డి, సిద్దాల పద్మ అంజయ్య, ధనలక్ష్మి రాజకుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎం.ఏ రజాక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రైవేటు దిండు భూపేష్ గౌడ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్, బలరాం మీర్పేట్ బి ఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, బి ఆర్ఎస్వి జిల్లా నాయకులు షేర్ రహమాన్ పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సుకు సిసి కెమెరా కీలకం

**షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య**



కొందుర్గు, మేజర్ న్యూస్( డిసెంబర్ 02) : సమాజ శ్రేయస్సుకు సిసి కెమెరాలు ఎంతో కీలకం పాత్ర వహిస్తాయని షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య అన్నారు. సోమవారం కొందుర్గు పోలీస్ స్టేషన్ ఆవరణలో సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ... ప్రజల భద్రతకు సిసి కెమెరాలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాలు, చర్చిలు, ముఖ్య కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. నేరాలను అధుపు చేయడానికి సిసి కెమరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ కృష్ణయ్య,కానిస్టేబుల్ శ్రీనయ్య, పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణానికి వక్ఫ్ బోర్డ్ భూమిని కేటాయించండి

## కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేసిన

జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులుజల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02):మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి వక్ఫ్ బోర్డ్ భూమిని కేటాయించాలని జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కోరారు. ఈ మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జల్ పల్లిలో నివసించే పేద ప్రజల కోసం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయించారని, ఆస్పత్రి నిర్మాణం కోసం మామిడిపల్లి గ్రామం సర్వేనెంబర్ 91, పహాడీ షరీఫ్ దర్గా కమాన్ వద్ద గల వక్ఫ్ భూమిని కేటాయిస్తే, ప్రజలందరికీ



అనుకూలంగా ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ వక్ఫ్ బోర్డ్ అధికారులతో మాట్లాడి, ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బి నాయకులు సయ్యద్ బదర్, బర్కత్ అలీ, ఆరిఫ్, అజీమ్, సలీం పాల్గొన్నారు.

**తెలంగాణ భవన్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కారించిన బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి**



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )తెలంగాణ భవన్ ఇంచార్జ్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం తెలంగాణ భవన్ లో మాజీమంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డిఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ భవన్ లో చేసిన సేవలను కొనియాడారు

# బీజేఎంసీలో ప్రజాపాలన కార్యక్రమం - పాల్గొన్న కార్పొరేటర్లు




గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, ముద్దం రాము, పద్మావతి పాపయ్య యాదవ్, షాపురం శ్రీనాథ్‌రెడ్డి, అస్లాంబిన్, బుర్ర సాగర్‌గౌడ్, నాయకులు షాపురం టింకురెడ్డి, నిఖిలా సంగారెడ్డి, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజాపాలన ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తున్నామని వెల్లడించారు.

## నేడు ప్రజాపాలన విజయోత్సవాలు...

మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 2): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పాలనాధికార రంగారెడ్డి ఆదేశానుసారం ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంల అమలులో భాగంగా నేడు మున్సిపల్‌లోని పలు కాలనీలలో మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, రెసిడె న్షిన్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అసైన్డ్ భూములకు రక్షణ ఏది..?

▶▶ శ్రీరంగవరం గ్రామంలో 400 ఎకరాల అసైన్డ్ భూముల కబ్జా..? ▶▶ అసైన్డ్ భూములపై కబ్జాదారుల కన్ను

▶▶ కబ్జాకు గురైన భూములను కాపాడాలని ముఖ్యమంత్రికి శ్రీరంగవరం గ్రామస్తుల విజ్ఞప్తి






మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో అసైన్డ్ భూములకు రక్షణ లేకుండా పోతుందని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములను సంరక్షించాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములు కబ్జాలకు గురవుతున్నాయని తెలపడానికి ఇందుకు ఉదాహరణే మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామం. ఈ గ్రామంలో 600 ఎకరాల అసైన్డ్ భూములు ఉండగా ఇందులో నుండి దాదాపు 400 ఎకరాల భూములను ఆక్రమించుకొని అమ్ముకున్నారన్న ఆరోపణలు గ్రామ నాయకులు, ప్రజలు నోటి నుంచి వినిపిస్తున్నాయి. 1971 సంవత్సరంలో ఎయిర్ ఫోర్స్ అకాడమి నుంచి సరెండర్ అయిన ఈ గ్రామంలో ఎక్కువగా అసైన్డ్ భూములు ఉండేవి. ఈ గ్రామంపై రెవెన్యూ అధికారులకు పట్టు లేకపోవడం వల్ల కబ్జా చేసినోడికి చేసినంత అసైన్డ్ భూములను కబ్జా చేసుకుని అమ్మేసుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భూముల రేట్లు ఆకాశాన్ని అంటడంతో కబ్జాదారులు అసైన్డ్ భూములను కబ్జా చేస్తూ వాటిని అక్రమంగా అమ్మేస్తూ జేబులను నింపుకుంటున్నారు. ఒకపక్క ప్రభుత్వ భూములను రక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కింద స్థాయిలో మాత్రం అసైన్ భూములు కబ్జాకు గురవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

కబ్జాకు గురైన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలి:

శ్రీరంగవరంలో కబ్జాకు గురైన సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే రెవెన్యూ అధికారులు ప్రచారం జరిపించి కబ్జాదారుల నుంచి వెనక్కి తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. శ్రీరంగవరం గ్రామంలో దాదాపు 600 ఎకరాలలో అసైన్డ్ భూములు ఉండగా కబ్జాకు గురై కేవలం 200 ఎకరాలు మాత్రమే మిగిలిందని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు గ్రామ నాయకులు, ప్రజలు తెలిపారు. కబ్జాకు గురైన 400 ఎకరాలను స్వాధీనం చేసుకొని ఏదైనా కంపెనీలకు ఇస్తే గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.

# రిలే నిరాహార దీక్ష

★ పేద, మధ్యతరగతి ప్రజల హక్కుల సాధనకు డిమాండ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ ( డిసెంబర్,02):పేద, మధ్య తరగతి వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్ల సాధనకై ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గొట్టె సురేష్ మాట్లాడుతూ, నిరుపేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటి కనీస అవసరాలను ప్రభుత్వం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఆయన మరింతగా మాట్లాడుతూ, ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవు అని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నిరుపేద ప్రజల కోసం చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షపై స్థానికులు మద్దతు ప్రకటించారు.

# మైనార్టీ విద్యార్థులకు సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్‌లు- దరఖాస్తులు ఆహ్వానం

★ కె. వీణ, జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారిణి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 2):విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ కోర్సులు చదవాలనుకునే మైనారిటీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ప్రస్తుతం అందుబాటులో ఉందని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కె. వీణ తెలిపారు. 2024 విద్యా సంవత్సరం (ఫాల్ సీజన్) అడ్మిషన్లకు సంబంధించి అర్హత కలిగిన విద్యార్థుల నుండి డిసెంబర్ 1, 2024 నుంచి డిసెంబర్ 31, 2024 సాయంత్రం 5 గంటలలోపు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. 2024 ఆగస్టు 1 నుండి డిసెంబర్ 31 మధ్యలో విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు అర్హులుగా పరిగణించబడతారు. దరఖాస్తుదారులు www.telanganaepass. cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ దరఖాస్తు తర్వాత అవసరమైన పత్రాలతో హార్డ్ కాపీలను జనవరి 20, 2025లోగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలి. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం ఈ పాస్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. మరిన్ని వివరాల కోసం 9492037940 లేదా 9000168256 నంబర్లను సంప్రదించవచ్చు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్ ద్వారా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించుకోవాలని కె. వీణ సూచించారు.

# చెత్తతో ఎరువుల తయారి కేంద్రాన్ని పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి






ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 02) : పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూడలోని చెత్తతో ఎరువుల తయారీ కేంద్రాన్ని కమిషనర్ వీరారెడ్డితో కలిసి సోమవారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనకై చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండిలోనే వేయాలని కోరారు. కాలనీలలో అసోసియేషన్‌లు ఇంటి వ్యర్థాలతో ఎరువుల తయారి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కొర్రెముల పరిధి బాలాజీ నగర్‌లోని పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, మున్సిపాలిటీ సిబ్బంది ప్రవీణ్, మహేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులే మా ప్రథమ లక్ష్యం

★ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): మౌలిక వసతుల అభివృద్దే మా ప్రథమ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి పేర్కొన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.03 రామలింగేశ్వర కాలనీలో రూ.15 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించబడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రామలింగేశ్వర కాలనీలో ఈ ప్రాజెక్టు పూర్తవడం ద్వారా పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజల అవసరాలు తీరతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 4న హిందువుల నిరసన ర్యాలీ

వికారాబాద్ హిందూ ఐక్యవేదిక సభ్యులు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 02): బంగ్లాదేశ్ లో అమాయక హిందువులపై జరుగుతున్న మతపరమైన హింసను అడ్డుకోవాలని,ప్రపంచ దేశాలు కలుగజేసుకొని దాడులు నివారించాలని వికారాబాద్ హిందూ ఐక్యవేదిక సభ్యులు అన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రామ మందిరంలో వికారాబాద్ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ.... బంగ్లాదేశ్ లో ఉన్న ముస్లింలు హిందువులపై దాడిని ఖండిస్తున్నామన్నారు. హిందూ మహిళలను, హిందువులను కిరాతకంగా హత్యలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మానవ హక్కుల ఉల్లంఘన స్వేచ్ఛకు భంగం కలిగించడమే అన్నారు. అక్కడి ప్రభుత్వం మానవ హక్కులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 4న వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ హనుమాన్ టెంపుల్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేస్తామని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో హిందూ సంఘాల నాయకులు డాక్టర్ రాజశేఖర్, సురేష్, విజయ్ కుమార్,ఆత్మలింగం, మాణిక్ రెడ్డి,విద్యాసాగర్,నవీన్, సదానందము, యాదగిరి, ముత్తారెడ్డి, చిగుళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాతత్వం కలిగి ఉండాలి

★ ఎంసీ పల్లి మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): ప్రతి ఒక్కరూ సేవాతత్వం కలిగి ఉండాలని మూడు చింతల పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి అన్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని శతకోటి హరే రామ హరే కృష్ణ భజన భక్త బృందానికి ఉచితంగా రాగి నీటి బాటిళ్లు అందజేశారు. అదేవిధంగా, మూడు చింతలపల్లి విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షుడు మేదోజి బలరాం చారి మరియు అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా భగవద్గీత పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దైవచింతనతో పాటు సేవాతత్వాన్ని అలవర్చుకోవాలి, అని సూచించారు. సుమారు రూ.50 వేల విలువైన రాగి బాటిళ్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ మర్యాల వీరేశం గుప్త, మాజీ చైర్మన్ క్యాతం రవి, పూజారులు నందగిరి ఉపేందర్ రావు, తమ్మలి నాగరాజు, సింగం రాజు, మహంకాళి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద కుటుంబాలను ఆదుకుంటాం

## -ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే కాలె యాదయ్య




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 2):రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మృతులంతా రైతులే కావడం చాలా ప్రమాదం బాధాకరమని, బాధిత కుటుంబాలను ఆదుకుంటామని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తామని, గాయపడి మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలమాణికి ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. సీఎంతో చర్చించి త్వరలో రోడ్డు పనులు ప్రారంభించేలా చూస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీవో చంద్రకళ తదితరులతో ప్రమాదం అంశంపై చర్చించినట్లు తెలిపారు. వారివెంట నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీ మూసీలో చెత్తను తొలగించి కిస్మత్‌పూర్‌లో డంపు చేస్తున్న అధికారులు

## వెరసి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు





గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01) : రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టి మూసీ కంపు కావడానికి కారణ మవు తుందంటూ ప్రజలు మండిపడుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది మూసీలో వ్యర్థాలను సేకరించి కిస్మత్‌పూర్‌లోని మూసీ వాగులో డంపు చేస్తున్నారు. గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన వ్యర్థాలతో స్థానికంగా కంపు కొడుతుందని స్థానికులు తెలుపుతున్నారు. ఇదేమని అడిగితే చెత్తను ఎక్కడ వేయాలని ఎదురు ప్రశ్నిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మూసీ సుందరీకరణ కోసం భారీ ప్రాజెక్టుతో ముందుకు వచ్చి తగు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా మూసీలోని అక్రమ కట్టడాలను సైతం కూల్చివేస్తున్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్నప్పటికీ వారిని సముదాయిస్తూ మూసీ సుందరీకరణకు సహకరించాలని కోరుతున్నారు. ఈ విషయంలో అధికారులు, సిబ్బంది ప్రభుత్వానికి సహకరించి మూసీని బాగు చేసే పనిలో భాగస్వామ్యం కావాలి కానీ, బీజేఎంసీలో పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. కార్పోరేషన్ పరిధిలో చెత్త చెదారాలను తీసుకువచ్చి కిస్మత్‌పూర్ ప్రాంతంలోని మూసీలో డంపు చేస్తున్నారు. ప్రతి రోజు పదుల సంఖ్యలో వాహనాలతో చెత్తా చెదారాలను తీసుకువచ్చి మూసీలో వేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే చెత్తను ఎక్కడ వేయాలంటూ తిరిగి ప్రజలను ప్రశ్నిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. వేసిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఆరోగ్యం, విద్యా రంగాల్లో విప్లవాత్మక మార్పులు

★ కలెక్టర్ గౌతం పోట్రూ ★ నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్ ప్రారంభం






మెడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): "ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్యా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. "ప్రజా పాలన విజయోత్సవం"లో భాగంగా మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల, కొత్త పారామెడికల్ కోర్సులు, ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగా మైత్రి క్లినిక్ ప్రారంభించబడ్డాయి.

**రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఆన్‌లైన్ ద్వారా నర్సింగ్ కళాశాల ప్రారంభం:**

ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం పోట్రూ మాట్లాడుతూ, "నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కోర్సులు, మైత్రి క్లినిక్ లాంటి కార్యక్రమాలు యువతకు శిక్షణతో పాటు, సమాజానికి ఆధునాతన సేవలు అందించడంలో కీలకంగా ఉంటాయి. ఈ అవకాశాలను యువత సమర్థవంతంగా వినియోగించుకోవాలి" అని పేర్కొన్నారు. 2024 నుంచి డిప్లొమా ఇసిజి టెక్నాలజీ (డిఇసిజి), డిప్లొమా ఇ మెడికల్ స్టెరిలైజేషన్ మరియు ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ (డిఎంఎస్టి) లాంటి కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. మల్కాజ్గిరి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణంలో ట్రాన్స్‌జెండర్ సమాజం కోసం ప్రత్యేకంగా మైత్రి క్లినిక్ ఏర్పాటు చేయబడింది. ఈ క్లినిక్ వారంలో రెండు రోజులు సేవలు అందించి, ట్రాన్స్‌జెండర్లకు సమగ్ర ఆరోగ్య సేవలను అందించనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి, మల్కాజ్గిరి డివిజన్ జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్. శోభ రాణి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వంశీ కృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సంపూర్ణ, వైస్ ప్రిన్సిపాల్ డి. జయంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి....

- ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హజరుకావాలి
- ఏవరిని అనుమతి లేకుండా గురుకుల స్కూల్స్,కాలేజీల్లోకి పంపొద్దు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం
- ప్రజావాణికి **128** ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 02):ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజా వాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆసరా పెన్షన్, భూ సమస్య లపై (128 )ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు.ముందుగా పర్మిషన్ తీసుకోకుండా గురుకుల స్కూల్స్, కాలేజీలలో,పాఠశాలలో ఎవ్వరిని కూడా అనుమతించరాదని, అనుమతి లేకుండా ఎవరైనా గురుకుల స్కూల్స్, కాలేజిలలో ప్రవేశించడం జరిగితే సొసైటి రూల్స్ కు విరుద్ధమని ,కాబట్టి ఎవ్వరిని కూడా అనుమతించరాదని హెచ్చరించారు.సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రి ని వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు.మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సజావుగా అమలు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

సి.ఎం.కప్ క్రీడలను డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు చేపడుతున్నందున ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు.డిసెంబర్, 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహిచాలని , అదే నెలలో 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలోను, 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్,ట్రైని కలెక్టర్ ఉమా హారతి,వికారాబాద్ ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి పని కోసం మావంతు సాయం

## ప్రభుత్వ కళాశాల భవనానికి రూ.లక్ష విరాళం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు02) : పేద విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ కళాశాల భవనాన్ని నిర్మించ తలపెట్టిన నేపథ్యంలో దాతలు ముమ్మరంగా విరాళాలు అందజేస్తున్నారు. ఎమ్మెల్యే శంకర్ తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని, మంచి కార్యక్రమంలో తాము కూడా భాగస్వామ్యులం కావడం సంతోషంగా ఉందని, కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వస్తున్న దాతలు అంటున్నారు. ఇందులో భాగంగానే సోమవారం పట్టణంలోని బీఏఎం డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ ఎలుకుర్తి నాగరాజు తనవంతు సహాయంగా భవన నిర్మాణం కోసం లక్ష రూపాయల చెక్కును క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు పది కోట్లతో నిర్మితమవుతున్న నూతన కళాశాల భవనం ద్వారా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరు షాద్‌నగర్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టే పేదలు చదువుకునే ప్రభుత్వ కళాశాల ఆధునికంగా ఉండాలనే లక్ష్యంతో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. నేటి సమాజంలో రాజకీయ నాయకులు అంటేనే దోచుకొని దాచుకునే నానుడి ఉందని, ఇందుకు పూర్తి భిన్నంగా ఎమ్మెల్యే శంకర్ తన సొంత నిధులతో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నాయకులు కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు : బండ్రూ శోభారాణి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః మేడ్చల్ జిల్లా నాగారం మైనారిటీ గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రూ శోభారాణి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలసి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా ప్రమాణాలు, పాఠశాల నిర్వహణపై సమీక్ష జరిపి కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బండ్రూ శోభారాణి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నాణ్యమైన విద్య, ఆహారం అందించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తోంది. విద్యా ప్రమాణాలను పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం. మైనారిటీ గురుకులాల అభివృద్ధి కోసం మా కృషి నిరంతరం కొనసాగుతుంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా



మైనారిటీ గురుకుల పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతుల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం లక్ష్యమని, విద్యార్థుల సంక్షేమం పట్ల పూర్తి కట్టుబాటు ఉంటుందని నేతలు స్పష్టం చేశారు. బండ్రూ శోభారాణి వండిన ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, అందిస్తున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టే కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె హెచ్చరించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె స్పష్టంచేశారు. ఈ సందర్భంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు పంగ హరిబాబు, వెంకట్ రెడ్డి, అన్నం రాజ్ సురేష్, ముక్క శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో ఆరు పడకల ఆసుపత్రి ప్రారంభం

## జేడిపల్లి వేణుగోపాల్ రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలో డిసెంబర్ 4న ఆరు పడకల ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనున్నారని మేడ్చల్ ఏ-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జేడిపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుర్కపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు పడకల ఆసుపత్రిని మంజూరు చేసినందుకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. నిరుపేద కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆసుపత్రిని మంజూరు చేసిందని వివరించారు. అసుపత్రి ప్రారంభోత్సవానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః బాల్యవివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మండల విద్యాశాఖాధికారి హబీబ్ అహ్మద్, శిశు సంక్షేమ శాఖ అధికారులు విద్యార్థులకు తెలియజేశారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం,వసతులలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి భా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిణి దేవి కిషన్ నాయక్, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో చేసిన ప్రగతికి నిదర్శనం

★ ప్రజా విజయోత్సవ ర్యాలీ ★ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా, ఈరోజు దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ఆఫీస్ నుండి పీ.ఎస్. రావు నగర్ కమాన్ వరకు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు నేటి విజయోత్సవాల రూపంలో నిలిచాయి. ఇది ప్రతి ఒక్కరికి గర్వకారణం, అని తెలిపారు. ప్రజల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. ఈ విజయోత్సవాలు ప్రభుత్వ ప్రతిష్టను మరింత బలపరుస్తాయి, అని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, డి.ఈ.ఈ ఎస్. బాల మురళి, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు మంగళ పురి వెంకటేష్, రామారం శ్రీహరి గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, స్నేహ మహిళా సంఘాల టౌన్ మిషన్ కోఆర్డినేటర్ నరసింహ, స్నేహ మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, అధ్యాపకులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

## మండల కార్యదర్శి మందాపురం నరేష్




మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః ఈ నెల 7,8 తేదీల్లో రెండు రోజుల పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నిర్వహించే సీపీఐ (ఎం) మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా 3వ మహా సభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి మందాపురం నరేష్ సోమవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను మేడ్చల్ పారిశ్రామిక వాడలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో జిల్లాల్లో ఉన్న సమస్యలపైన, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించటం జరుగుతుందని తెలిపారు. సీపీఐ(ఎం)పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నర్సింగ్ రావు, ప్రశాంత్, నాయకులు చంద్ర శేఖర్, నర్సింహా, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనలో మరో నలుగురు రిమాండ్

కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 2): లగచర్ల ఘటనలో మరో నలుగురు కోర్టు ఎదుట లొంగిపోయారు. సోమవారం కొడంగల్ మున్సిఫ్ కోర్టులో రాంచందర్, ఎన్.హన్మంతు, లోకేశ్‌నాయక్, కుమ్మరి శివకుమార్ లొంగిపోయారు. న్యాయమూర్తి 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్‌ను విధించారు. లొంగిపోయిన నలుగురికి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి పోలీసులు పరిగి సబ్ జైలుకు తరలించారు. లగచర్ల ఘటనలో ఇప్పటి వరకు రిమాండ్ అయిన వారి సంఖ్య 33కు చేరింది.

# బులెరో వాహనం బోల్తా ఇద్దరు యువకులు మృతి




వికారాబాద్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 02)ః బులెరో- కారు ఠెండు వాహనాలు ఢీకొని బైక్‌పై వెళ్తున్న ఇద్దరి యువకులపై పడడంతో వారు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... సోమవారం సాయత్రం హైదరాబాద్ నుండి కోటపల్లికి మద్యం బాటిళ్ల లోడ్‌తో వెళ్తున్న బులెరో వాహనం ఎస్ఎపి కళాశాల వద్దకు రాగానే పీజీ బ్లాక్ నుండి మేయిన్ రోడ్డువెళ్తున్న కారును ఢీ కొట్టింది. దీంతో రెండు వాహనాలు ఢీ కొట్టడంతో కుడివైపు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులపై మద్యం బాటిళ్ల లోడ్‌తో ఉన్న బులెరో వాహనం పడడంతో వారిద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆ యువకులు మార్గమధ్యలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతులలో ఒకరు రాజీవ్ నగర్‌కు చెందిన రవి, మరొకరు చత్తీస్‌గడ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మద్యం బాటిళ్ల లోడు రోడ్డుపై బోల్తా కొట్టడంతో రోడ్డు అంతా సీసలమయంగా మారింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడంతో పాటు మద్యం కూడా నేలపాలు అయ్యింది. రోడ్డుకు అడ్డంగా పడిన బులెరో వాహనాన్ని జేసీబీ సహాయంతో పోలీస్ సిబ్బంది రోడ్డు పక్కకు జరిపారు. ఇతర వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా తగు చర్యలు తీసుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి రైతులను మోసం చేసింది

## - నరేంద్ర మోడీ సహకారంతో అభివృద్ధి -బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్



షాబాద్ మెజర్ న్యూస్ ( డిసెంబర్ 02 ) :షాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవడమేకానీ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 6గ్యారంటీల పేరుతో 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు ఏ ఒక్క గ్యారంటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ పాలనకు అద్దం పడుతుందని అన్నారు. ముఖ్యంగా రైతూ రుణమాఫీ పూర్తి చేశాం అని చెప్పుకుంటూ రైతులను మొదటగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 50 శాతం రుణాలు కూడా మాఫీ చేయలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వుంది. ఈ రాష్ట్రంలో నరేంద్ర మోది గారి సహకారం వల్ల మాత్రమే ఇప్పటికీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ చేసింది ఏమి లేదని అన్నారు, ప్రభుత్వాలు మారినా ఇక్కడ పాలన మాత్రం ఒక్కటే అని అభివృద్ధి పై కాకుండా దోచుకోవడం పైనా మాత్రమే దృష్టి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీధర్ రెడ్డి, రాము, కుతురు మహేందర్,మానయ్య,గోపాల్ .సతీష్ రెడ్డి, రాజీవ్ రెడ్డి,మహేష్, నారాయణ, మల్లరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.